తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
20 మార్చి 2024
పేజీలు : 08



# పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- **పోలింగ్ కేంద్రాల్లో సమస్యలను గుర్తించాలి**
- **85 సంవత్సరాల వృద్ధులకు పోస్టల్ ఓటింగ్ అవకాశం**
- **పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ ఏఆర్ఓ రోహిత్ సింగ్**

**పాలకుర్తి, మార్చి 19 (జనంసాక్షి) :** తెలంగాణలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సెక్టార్ పోలింగ్, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ ఏఆర్ఓ రోహిత్ సింగ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన నివేదికను ఏ ఆర్ ఓ కు అందజేశారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న సెక్టార్ అధికారులు గుర్తించాలని ఆదేశించారు. వేసవిలో పార్లమెంటు ఎన్నికలు జరుగుతన్నాయని, పాలకుర్తి నియోజకవర్గం లోని 294 పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని ఓటర్లను చైతన్యం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలపై ఎప్పటికప్పుడు పరిశీలించాలని సెక్టార్ అధికారులకు ఏ ఆర్ ఓ రోహిత్ సింగ్ సూచించారు. సమస్యాత్మక గ్రామాల వివరాలను అందించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ 80 సంవత్సరాల వయస్సు వారికే పోస్టల్ ఓటింగ్ అవకాశం కల్పించిందని, పార్లమెంటు ఎన్నికలకు 85 సంవత్సరాల వయసు వారికే పోస్టల్ ఓటింగ్ అవకాశం కల్పించిందని తెలిపారు. ఆసక్తిగల ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన మిగతా 2లో..

## కంకర తేలిన రోడ్డు



- **గత ప్రభుత్వం శంకుస్థాపన చేసి పనులు గాలికి వదిలేసింది**
- **ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేదు**

**చెన్నరావు పేట, మార్చి 20 (జనంసాక్షి) :** మండలంలోని బొజేర్వు గ్రామం నుంచి జగ్గు తండాకు, తమ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైందని సంతోషించామని,కానీ సంవత్సరం గడుస్తున్న కూడా నిర్మాణం పూర్తికాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని జగ్గు తండా గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన చేశారని, కాంట్రాక్టర్ మొదట మట్టి కొట్టారని, తర్వాత కొంత కాలానికి అక్కడక్కడ కంకర పరిచి వదిలేశారని తెలిపారు.ఆ కంకరపై ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని, కొందరు కిందపడి గాయపడ్డారని చెబుతున్నారు.నాయకులు,అధికారులు ఇకనైనా స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఉద్యమాల హరివిల్లు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం

- **సిపిఎం జిల్లా కమిటీ చిట్యాల సోమన్న**

**పాలకుర్తి, మార్చి 19 (జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఉద్యమాల హరివిల్లు కామ్రేడ్ మల్లు స్వరాజ్యమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం లు అన్నారు.మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం లో మల్లు స్వరాజ్యం గారి రెండవ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం ఆధ్వర్యంలో స్వరాజ్యం గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ముఖ్య భూమిక పోషించారని. దున్నేవారికి భూమి కావాలని నైజాం నవాబు గద్దె దిగాలని సాగిన మహోత్తర సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ఉద్యమం అన్నారు. సాయుధ పోరాట ఫలితంగా మూడువేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని. 4000 మంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని.ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయబడిందన్నారు. భూస్వామ్య వర్గంలో పుట్టిన పీడత వర్గాల కోసం తుది శ్వాస వరకు పనిచేశారని. రెండు పర్యాలు ఎమ్మెల్యేగా గెలిచి నిత్యం ప్రజల కోసం గల మెత్తరన్నారు.ఎర్రజెండా ఊపిరిగా పోరాటమే ఆయుధంగా సాగిన పోరాటంలో మల్లు స్వరాజ్యం గారు కీలక పాత్ర పోషించారు అన్నారు. వారు గొప్ప మిగతా 2లో..

# పార్లమెంట్ ఎన్నికలకు సమర్థవంతంగా నిర్వహించాలి

ఐదు రోజుల వరకు పోస్టల్ బ్యాలెట్ క దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. పోస్టల్ ఓటింగ్ దరఖాస్తులకు ఏప్రిల్ 20 వరకు అవకాశం ఉందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఆరు మండలాలు ఉన్నాయని, జనగామ జిల్లాలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలు, వరంగల్ జిల్లాలో రాయపర్తి మండలం, మహబూబాబాద్ జిల్లాలో తొర్రూరు, పెదవంగర మండలాలు ఉన్నాయని తెలిపారు. ఆరు మండలాల్లో 36 సెక్టార్లను ఏర్పాటు చేసి 36 మంది సెక్టార్ పోలింగ్, పోలీస్ అధికారులను నియమించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, రాయపర్తి, పెద్దవంగర, తొర్రూరు మండలాల తహసిల్దార్లు తీరందాస్ వెంకటేశం, సిహెచ్ అంజయ్య, హుస్సేన్, శ్రీనివాస్, మహేందర్, వినోద్ కుమార్, ఎన్నికల డిటి రామారావు, సెక్టార్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యమాల హరివిల్లు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం

ఆదర్శ కమ్యూనిస్టు అని ఆమె నిరడం భారత నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాసంపల్లి నాగయ్య, సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, దండిగా పెద్దపురం, రాచర్ల రాజు, మైబు, అబ్బాస్, ఉప్పలయ్య, సారయ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు,

## నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల వేతనాలను చెల్లించాలి




**ఏటూరునాగారం, మార్చి 19(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. 4 నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఒకవైపు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న తమకు, నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగ భవాని, మాధవి, శ్వేత, విజయ్, కుమార్, గంగాధర్, భద్రయ్య, ప్రభుదాస్, అరుణ్, దేవేందర్, సునీల్, సుధాకర్, బతుకమ్మ, మానస తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేసిన సూపర్ వైజర్ శ్రీలత



**ఖానాపూర్ రూరల్ 19 మార్చి (జనం సాక్షి):** ఖానాపూర్ మండలం లోని దిలాల్పూర్ ,గోసం పల్లె అంగన్వాడీ సెంటర్ లను ఖానాపూర్ స్రి శిశుసంక్షేమ శాఖ సూపర్ వైజర్ శ్రీలత మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్ లోని పిల్లల ఎత్తు బరువులు అంగన్వాడీ అప్ లో పొందుపరచాలని సూచించారు. అలాగే గర్భిణులు, బాలింతలు అంగన్వాడి సెంటర్ లోనే పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లోని పరిధిలో ఫ్యామిలీ సర్వేను చేయాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు.

# కాస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు ఏఎమ్మార్ ఉచిత బస్సు



- **ఉపాధ్యాయులు కృతజ్ఞతలు**

**మల్హర్, మార్చి 19(జనంసాక్షి)** పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న క్రమంలో మండలం లోని దుబ్బ పేట, మల్లారం గ్రామాల పరిది లోనున్న కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న బాలికల కు ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లుగా ఏఎమ్మార్ పిఆర్ఓ మల్లేష్ తెలిపారు. ఈ సందర్బంగా పిఆర్ఓ మాట్లాడుచు బాలికలకు మండల కేంద్రం లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడంతో బాలికల కు దుర బారం ఉండమే కాకుండా రవాణా సౌకర్యం లేకపోవడం తో ఉపాధ్యాయుల వినతి మేరకు ఏఎమ్మార్ హెడ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు ఆదేశాలతో బాలికల కు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలను చేర్చండి



- **సీడీపీఓ స్వాతి**
- **ములుగు ఆర్టీసి బస్టాండ్ లో పోషణ పక్ష కార్యక్రమం....**

**ములుగు ప్రతినిధి, మార్చి19 (జనం సాక్షి):** ప్రతి రోజు ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడం వలన ఐరన్ పుష్కలంగా లభిస్తుందని, దీంతో రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని సీడీపిఓ స్వాతి అన్నారు. మంగళవారం ములుగు బస్టాండ్ లో ములుగు సీడీపిఓ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ స్వాతి మాట్లాడుతూ మారుతున్న కాలంలో చాలా మంది అనారోగ్యాల పాలవుతున్నారని,ప్రతి ఒక్కరు రోజు వారి ఆహారంలో చిరుధాన్యాలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి,అరుణ,సరస్వతి,సిసిఐ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండ విద్యుత్ ఉపకేంద్రాన్ని సందర్శించిన మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి



**స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 19 (జనం సాక్షి)** :మండలంలోని తాటికొండ 33/11 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులు నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించాలని , విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ట్రాన్స్ఫార్మర్లు కాలకుండా నియంత్రించాలని, విద్యుత్ ఉపకేంద్రం మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఘన్పూర్ డివిజన్ నందు అద్దె భవనాల్లో కార్యాలయం విధులు నిర్వహిస్తున్న వాటికి సొంత భావనల నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎస్ఈ వేణుమాధవ్, స్టేషన్ ఘన్పూర్ డిఈ హుస్సేన్ నాయక్,డిఈ విజయ్ కుమార్, ఏడిఈ సత్యనారాయ ణ, ఏఈలు, తదితర విద్యుత్ అధికారులు, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు రజాకర్ సినిమా చూడాలి

**కొండ్లె శ్రీనివాస్**



**ములుగు ప్రతినిధి ,మార్చి 19(జనం సాక్షి):** రచయితల సంఘం నాయకుడు కొండ్లే శ్రీనివాస్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ వీలైనంతవరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు రజాకర్ సినిమా చూడనంటే నిజాముల అరాచకాలను సమర్థించినట్టే నని మన చరిత్రను మనం తెలుసుకోకపోతే ఈ ధరిత్రి కి ద్రోహం చేసినట్టేనని, అలనాటి తెలంగాణ బానిస బతుకులను ఈ చలన చిత్రం లో చూడకుంటే మనిషి అనేవాడికి అర్థం లేనట్టే నన్నారు. మానని గాయాల గాథలను మనుసు పెట్టి చూడక ఈ సినిమా ను వ్యతిరేకించేటోడు నిజంగా రజాకార్ల వారసుడన్నట్టే నని మన ఆడపడుచుల మాన ప్రాణాలను దోచిన అసురశక్తులపై కసితో రగులకుంటే నిజంగా మనం బతికున్నా చచ్చినట్టే ననీ రాజకీయాలకు సంబంధం లేకుండా మానవీయ కోణంలో ఈ సినిమా చూసి సోదరభావంతో ముందుకు కదలాలన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గ్రామ పెద్దలు



**వెంకటాపూర్(రామప్ప)మార్చి19(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన ముప్పిడి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి నల్లగుంట గ్రామ పెద్దలు 22500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.మృతుడి కుమారుడు ముప్పిడి నాగరాజు కు గ్రామ పెద్దలు తమవంతు ఆర్థిక సహాయంగా 22,500 రూపాయలు సహాయం చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పేర్ల రవి,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సాద రమేష్,మెర్గు మల్లయ్య,పేర్ల శ్రీనివాస్,డాక్టర్ సతీష్,హాట్కర్ రవి,మండల రణధీర్ రెడ్డి, దాదా మల్లయ్య, దాదా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జీ మంజూరు చేసిన సీతక్కకు ధన్యవాదాలు



**కొత్తగూడ మార్చి 19 (జనంసాక్షి) :** వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వేలుబెల్లి ప్రజల సౌకర్యార్థం కత్తెర వాగు బ్రిడ్జి ఐదు కోట్లతో మంజూరు చేయడం పట్ల మంత్రి సీతక్క కు ధన్యవాదములు తెలిపిన వేలుబెల్లి మాజీ సర్పంచ్ వజ్జా వెంకటలక్ష్మి సురేందర్. ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రభుత్వం వచ్చిన 100 రోజులనే బ్రిడ్జి మంజూరు చేసిన మంత్రి సీతక్కకు,బ్రిడ్జి కొరకు కృషిచేసిన వేలు బెల్లి మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ కు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## నెక్కొండ ఎంపీడీవోగా ప్రవీణ్ కుమార్



**నెక్కొండ, మార్చి 19 (జనం సాక్షి) :** నెక్కొండ ఎంపీడీవో గా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు ..ప్రస్తుతం నెక్కొండలో పనిచేస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు ఖమ్మం ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా వెళ్లారు. బదిలీపై నెక్కొండకు ఎంపీడీవో గా వచ్చిన ప్రవీణ్ కుమార్ నర్సంపేట మండల పరిషత్ కార్యాలయం సూపరిడెంట్ గా పనిచేస్తు నెక్కొండ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు...



**భీమదేవరపల్లి, మార్చి 19 (జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూరులో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నేటి నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్ష కొనసాగనుంది.నిమిషం నిబంధన ఎత్తివేతతో ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు సైతం విద్యార్థులను పరీక్ష కేంద్రానికి అనుమతించారు. భీమదేవరపల్లి మండలంలో మొత్తం 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వ ఉన్నత పాటశాల లో 149-మందికి 149 హాజరయ్యారు. ప్రభుత్వ మోడల్ స్కూల్లో 230 మందికి 230 హాజరయ్యారు. విద్యార్థులు మంగళవారం రెండో పరీక్షలకు రెండు సెంటర్ల మంది మొత్తం 379 మంది హాజరైనట్టు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## దుర్గమ్మ గుడి ప్రారంభోత్సవానికి విచ్చేసిన దొంతి మాధవరెడ్డి



**నెక్కొండ, మార్చి 19 (జనం సాక్షి) :** మండలంలోని నెక్కొండ తండాలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న దుర్గమ్మ గుడి ప్రారంభోత్సవానికి విగ్రహ దాత నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి , పత్తిపాక గ్రామంలో దుర్గమ్మ పూజలు పాల్గొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడతానని అందరూ తమకు సహకరించాలని కోరారు కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు ,మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి ,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల ప్రసాద్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్ ,మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు ,కొల్లు వెంకటసుబ్బారెడ్డి ,ఈదునూరి సాయికృష్ణ ,చల్ల పాపిరెడ్డి మెరుగు విజయ్ ,బొమ్మరబోయిన రమేష్ ,రావుల మహిపాల్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ,బాలనే ప్రశాంత్ ,నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోర్టును సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

- పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన
- న్యాయ సంబంధిత విషయాలపై విద్యార్థులకు అవగాహన



**బెల్లంపల్లి, మార్చి 19, (జనంసాక్షి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ విద్యార్థులు మంగళవారం బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించారు. కళాశాల క్షేత్ర పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టీ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకులు కేసమ్మక్క ఆధ్వర్యంలో బిఏ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు ఉదయం కళాశాల నుంచి బయలుదేరి బెల్లంపల్లి పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు చేరుకున్నారు. అక్కడ జడ్జి జానమంచి ముఖేష్ గారిని కలిశారు. కోర్టు నిర్వహణ న్యాయ సంబంధిత విషయాల గురించి అక్కడి సిబ్బంది ద్వారా అవగాహన చేసుకున్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి అనేక కార్యక్రమాలు ముందు ముందు కూడా చేపడుతామని ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**తరిగొప్పుల, మార్చి 19 (జనంసాక్షి) :** సాంకేతికతో నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తరిగొప్పుల ఎస్ఐ అయ్యల శ్వేత అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మంగళవారం రోజున కళాజాత నిర్వహించారు. సామాజిక దురాచారాలు మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు తదితర అంశాల పట్ల పాటల రూపంలో కళాకారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్వేత మాట్లాడుతూ ప్రాచీన కాలంలో భౌతికంగా దాడులు చేసి దొంగతనాలకు పాల్పడేవారనీ, ప్రస్తుత తరుణంలో బాగా చదువుకున్నవాళ్లు టెక్నాలజీని ఉపయోగించి నేరాలకు, దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. అందుకే ఇలాంటి నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్, టీం లీడర్ తిప్పర్తి శ్రీనివాసులు, కళాకారులు గద్దర్ సాంబయ్య, గడిపే బాలయ్య, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్ , ఐడి కార్డుల అందజేత




**దంతాలపల్లి మార్చి 19(జనం సాక్షి)** మండ లంలోని కుమ్మరి కుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వాసవి క్లబ్ సరస్వతి తోరూర్ వారి ఆధ్వర్యంలో, జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల కుమ్మరి కుంట్లలో పనిచే స్తున్న గణిత ఉపాధ్యా యుడు తమ్మి రమేష్ వివాహ దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు బెల్ట్, ఐడి కార్డులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సరస్వతి తొర్రూర్ అధ్యక్షులు ఎం సోమయ్య మాట్లాడుతూ. విద్యార్థులందరూ కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, కోరారు.కార్యదర్శి ఈ.శ్రీనివాస్, సిహెచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను ఉపయోగించుకొని అదేవిధంగా స్వచ్ఛంద సంస్థలు అందించే ప్రోత్సాహకాలను కూడా వినియోగించుకుని మంచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని, పదవ తరగతిలో జిపిఏ 10 సాధించిన విద్యార్థులకు మా వాసవి క్లబ్ తరఫున ప్రోత్సాహక బహుమతులను అందిస్తామని, తను పనిచేస్తున్న పాఠశాలలోనే విద్యార్థులకు సుమారు 7 వేలు రూపాయల విలువగల బెల్టులు, ఐడి కార్డులు పంపిణీ చేయడాన్ని కొనియాడి ఇలాంటి సేవలు మరెన్నో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వెంకన్న, షేక్ .జాఫర్ అలీ, పి.శోభారాణి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### వరంగల్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన

**వరంగల్ ఈస్ట్, మార్చి 19 (జనం సాక్షి)** శానిటేషన్ నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేఅధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ లోని పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ తో పాటు వరంగల్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో నీటి సరఫరా సానిటేషన్ స్థితిగతులను కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోతన ట్రాన్స్ఫర్ స్టేషను పరిశీలించిన కమిషనర్ చెత్త తరలింపు విధానాన్ని, ప్లాంటు సామర్థ్యం, పనిచేసే విధానాన్ని ముఖ్య ఆరోగ్యాధికారిని అడిగి తెలుసుక ున్నారు.అనంతరం వరంగల్ బ్యాంక్ కాలనీ ప్రాం తం లో పర్యటించి స్థానికులను నీటి సరఫరా తీరు ను అడిగి తెలుసుకుంటూ ప్రతిరోజు ఎంతసేపు నీ రు సరఫరా అవుతుంది ? నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా? నీటి పన్నులు చెల్లిం చారా?అని క్షేత్ర స్థాయి స్థితి గతులను అడిగి తెలుసు కున్నారు. ఈ ప్రాంత పరిధి లోని ఈఎస్ఎల్ఆర్ కు ఎన్ని నల్లా కనెక్షన్ లు ఉన్నాయని ఏ ఈ ని అడుగగా సుమారు 3 వేలు ఉన్నా యని తెలుపగా, సానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా ఇదే ప్రాం తంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది తో మాట్లాడిన కమి షనర్ ఉదయం ఎన్ని గంటలకు విధులకు హాజరవుతారని ?అడిగి తెలుసుకున్నారు ,అనంతరం దేశాయి పేట గొల్ల వాడ లో పర్యటించి నీటి సరఫరా విధానాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఎల్ బి నగర్ పద్మనగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా తీరు ను స్థానికులను అడిగి తెలుసుకొని నీటి వృధా ను అరికట్టాలని, అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవాలని ఆన్ ఆఫ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, లైన్ మెన్ లు ఎప్పటికపుడు లీకేజీలను అరిక ట్టెలా చూడాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు .కమిషనర్ వెంట ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ శ్రీనివాస్ సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య డిఈ లు సారంగం రంగారావు కృష్ణమూర్తి రవీందర్ ఏఈలు సౌజన్య సతీష్ సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ రాజ్ ధరమ్ సింగ్ ఎల్లా స్వామి తదితరులు ఉన్నారు.



## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి



**వరంగల్ బ్యూరో, మార్చి 19 (జనం సాక్షి)** సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ లోని మార్కజీ హై స్కూల్ లో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పరీక్షలను పురస్కరిం చుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసు లతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్ ఫోన్ జోన్ గా పరిగణలోనికి తీసుకుపోవడంతో పాటు పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పేదల హక్కుల సాధన కోసం పోరాడేది కమ్యూనిస్టులే

### నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి




**దంతాలపల్లి మార్చి 19(జనం సాక్షి)**పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు, ఉపాధి సాధన కోసం నిజాయితీగా పోరాటాలు నిర్వ హించేది కమ్యూనిస్టులు మాత్ర మేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.దంతాలపల్లి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. గత పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు దక్కలేదని ,ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని నూతన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిజమైన పేదలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాల వలన నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, నిరుద్యోగిత 24 శాతం అయిందని, వికసిత భారత్ పేరుతో దేశంలో పేద, మధ్య తరగతి వారిపై పన్నులు మోపి కార్పొరేట్లకు సంపద దోచిపెడుతున్నారని ,ప్రపంచ కుబేరులలో భారత్ కుబేరుల సంఖ్య పెరిగిపోతుందని, దేశంలో పేదరికం అంతకంతకు పెరుగుతుందని, మత విద్వేష రాజకీయాలతో పాలన సాగిస్తూ ప్రజలను మాయ చేస్తున్న మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశం లో సిపిఐ జిల్లా నాయకులు తురక రమేష్, సారయ్య, మురళి, సోమారపు వెంకటయ్య, కృష్ణ, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## వాణి విద్యానికేతనం స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలి

### ఐక్య విద్యార్థి సంఘాలు విన్నపం



**వరంగల్ ఈస్ట్, మార్చి 19 (జనం సాక్షి)** వరంగల్ డీఈఓ కార్యాలయంలో సూపరిడెంట్ చక్రవర్తి కి మంగళవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడ్డంనాగార్జునఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదల్లాశరత్ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి యారా ప్రశాంత్ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ.....వరంగల్ జిల్లా కరీమాబాద్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతం లోని వాణి విద్యానికేతన్ లో నాలుగో తరగతిని చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని చితకబాదిన సంఘటనపై విచారణ జరిపి విద్యార్థినికి న్యాయం చేయవలసిందిగా సంబం ధిత జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. అదే విధంగా ప్రభుత్వ నిబంధనలు పాటించ కుండా ఆటస్థలం ఫైర్ సేఫ్టీ క్వాలిఫై టీచర్ , మరియు ఒక బ్రాంచ్ కే పర్మిషన్ ఉంటే మరొక బ్రాంచ్ పేరుతో అడ్మిషన్ చేసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్న వాణి విద్యానికేతనం యాజమాన్యం చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయవలసిందిగా వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ పరీక్షల ఫీజు గడువు పెంపు

**దంతాలపల్లి మార్చి 19(జనం సాక్షి)** తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించనున్న ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజులు చెల్లించడానికి ఈ నెల 21వరకు పొడగించినట్టు దంతాలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ పి. వేణు మాధవ రెడ్డి, ఒక ప్రక టనలో తెలిపారు. ఏప్రిల్, మే,నెలల్లో నిర్వహించనున్న పరీక్షల కోసం విద్యార్థులు తత్కాల్ స్కీం లో పరీక్ష ఫీజును మీసేవా లేద టీఎస్ ఆన్ లైన్ కేంద్రాల్లో స్వయంగా చెల్లించాలని వారు సూచించారు. పదో తరగతికి తత్కాల్ ఫీజు రూ.500, ప్రతి సబ్జెక్టుకు రూ.100 అలాగే ఇంటర్మీడియట్ కు తత్కాల్ ఫీజు రూ.1000, ప్రతి సబ్జెక్టుకు రూ.150 చెల్లించాలని వారు కోరారు. ఓపెన్ లో అడ్మిషన్లు పొంది ఇంకా ఫీజులు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## తేర్వి కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండమార్చి19(జనంసాక్షి)**మండలంలోని చిన్న బుగ్గారాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పవార్ విలాస్ రావు తండ్రి పవార్ రాయులు ఇటీవలే స్వర్గియులైనారు.ఇందులో భాగంగా మంగళవారం రోజున వారి గ్రామంలో నిర్వహించిన తెర్వి కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు మండల ఎంపీపీ రాథోడ్ సజన్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ బ్యూరో, మార్చి 19(జనంసాక్షి ):** కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయిలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాభై వేల నుంచి పది లక్షల మధ్య డబ్బుల లావాదేవీలు జరిగితే కచ్చితంగా రసీదు ఉండాలని పేర్కొన్నారు. 10 లక్షల పైన లావాదేవీలు ఉంటే ఆదాయ పన్ను శాఖ పరిధిలోకి వెళ్తుందని చెప్పారు. జిల్లాలో దాదాపుగా 86 ఏటీఎంలు ఉన్నాయని, వాటిల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. లాకర్స్ లో గోల్డ్ ను పర్యవేక్షించి, క్యాష్ జెనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్ ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్ లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. అనంతరం పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎలాంటి ఉల్లంఘనలు, సంఘటనలు చోటు చేసుకున్న సి-విజిల్ యాప్ లో రిపోర్ట్ చేయాలని సూచించారు. పబ్లిక్ అండ్ ప్రైవేట్ స్థలాల్లో సమావేశాలు నిర్వహించాలన్న, గోడలపై రాతలు రాయాలన్న, ఫ్లెక్సీ లు, లౌడ్ స్పీకర్లు తదితర అంశాలపై సువిధా పోర్టల్ లో అనుమతి తప్పనిసరిగా పొందాలని ఆయన సూచించారు. ఏప్రిల్ 15 వరకు ఫార్మ్-6 లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. 85o ఏళ్ల వారు 12%ణ% ఫార్మ్ లో ఆర్డీఓ ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలని, వారికి ఇంటి నుంచి ఓటు వేసేందుకు అవకాశం లభిస్తుందని చెప్పారు. ప్రార్థన మందిరాల చోట్లలో ఎలాంటి ప్రచారాలు చేయకూడదని తెలిపారు. అనంతరం జిల్లాలోని ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్ యజమానులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎలక్షన్ పోస్టర్లు, పాంప్లెట్, ఫ్లెక్సీలు, యాడ్ లు, పేరు, అడ్రస్ లేకుండా ప్రింట్ చేయకూడదని, లౌడ్ స్పీకర్లు, రోడ్డు షోలపై అనుమతి పొందాలని తెలిపారు. ఎవరైనా ఈ నియమ నిబంధనలను వ్యతిరేకిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఎల్డీఎం శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ ,పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, బ్యాంకర్లు, ప్రింటర్ యజమానులు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులు ప్రారంభం



**రామకృష్ణాపూర్, మార్చ్ 19, (జనంసాక్షి) :** మం దమర్రి ఏరియా రా మకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ లో బి. ఎ ల్. ఎస్ (బేసిక్ లైఫ్ స పోర్ట్), ఏ సి ఎల్ ఎస్ (అక్యూట్ కరోనరీ సిం డ్రోం అరెస్ట్ రిథంస్ అండ్ అడ్వాన్స్డ్ ట్రామ లైఫ్ సపోర్ట్ )అనే అం శంపై ఈ. ఎం.ఆర్.ఐ , జి.వి.కె ఫౌండేషన్ హైదరాబాద్ డాక్టర్స్ చే శిక్షణ తరగతులు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ తరగతులు మార్చి 19 నుండి మార్చి 22 వరకు నాలుగు రోజులపాటు బెల్లంపల్లి రీజియన్ (శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, ఎస్.టి.పి.పి), డాక్టర్స్, స్టాఫ్ నర్స్, వార్డ్ బాయ్స్, కు అందించడం జరుగుతుందని ఏరియా హాస్పిటల్ అడిషనల్ సీ.ఎం.ఓ డాక్టర్ ఉష తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ అత్యవసర సమ యాలలో రోగికి అందించవలసిన వైద్యం గురించి అవగాహన కల్పించడం జరుగుతుం దనా న్నరు. ఈకార్యక్రమంలో డాక్టర్ జయవాని, ఏఐటియుసి నాయకులు అక్బర్ అలీ, ఆంజ నేయులు, పిట్ సెక్రటరీ నాగేంద్ర బట్, డాక్టర్లు ప్రసన్న, జావేద్,ఈ.ఎం.ఆర్, జి.వి.కె, డాక్టర్ రవి ఈ.ఎం.ఆర్ జి.వి.కె, సంక్షేమ అధికారి జీదుల శ్రీనివాస్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ లను తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ ఈస్ట్, మార్చి 19( జనం సాక్షి)** వరంగల్ ఎనుమాముల వ్యవ సాయ మార్కెట్ యార్డ్ లోని ఎల క్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రప రిచిన స్ట్రాంగ్ రూమ్ లను త్రైమాసిక తనిఖీలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎం లను, వాటికి సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంల కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ల గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తనిఖీల అనంతరం స్ట్రాంగ్ రూములకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, తహసీల్దార్లు విజయ్ కుమార్, భాస్కర్, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్లు సంతోష్, శ్యాం కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మణి, , నేహాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**దంతాలపల్లి మార్చి 19(జనం సాక్షి)**మండలంలోని పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన పోలోజు నవీన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున వారి ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా రూ 70వేలు 1998 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ చల్లమల్ల రాజేందర్, ఈగ మహేష్, వెంకట్, చెన్న వెంకట్, కాశమల్ల రాంబాబు, రవి, కిరణ్, హబీబ్, గుడిసెల సంజీవ ఆధ్వర్యంలో వైద్యం కోసం ఆర్థిక సహా యంగా రూ 70వేలు మంగళవారం అందజేశారు.

# వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్టీ మెగా ఉచిత వైద్యశిబిరం

## ప్రారంభించిన బచ్చన్నపేట ఎస్సై కంకాల సతీష్

## కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్

**బచ్చన్నపేట మార్చ్ 19 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామంలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెూప్ ఆఫ్ హ్యాండ్ వారి సౌజన్యంతో మల్టీ మెగా ఉచిత వైద్య శిబిరం స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. ఇందులో ఊపిరి తిత్తులు ,గుండె,శ్వాస సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఎక్స్రేలు తీసారు. బిపి,షుగర్, జనరల్ దంత,కంటి,రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ మెగా శిబిరాన్ని ప్రారంభించిన స్థానిక ఎస్ ఐ సతీష్ మాట్లాడుతూ ఇది ప్రజలకు ఉపయోగమైన కార్యక్రమం అని, ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ వారిని అభినందించారు అలాగే ఈ ఫౌండేషన్ వారు సిసి కెమరాల ఏర్పాటులో తమ వంతు కృషి చేసి నేరాలు అదుపు చేయడంలో సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్,వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, నూకల నర్సిరెడ్డి,దునుకు వెలాద్రి,ఆముదాల మల్లారెడ్డి, ఆముదాల భూపాల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, ఉప్పలపాటి హేమంత్, డా:కెన్నెడీ, జయరాజ్ గౌరవ సలహాదారు వేలాద్రి



పాల్గొన్నారు, సుమారు 560 మందికి వైద్యం అందించి వారికి కావలసిన మందులు, అందించారు

# లక్ష్మీనరసింహుని బ్రహ్మోత్సవాలు చూద్దము రారండి

## ప్రారంభమైన నరసింహుని బ్రహ్మోత్సవాలు

## మొదటి రోజులో భాగంగా కనువిందు చేసిన సూర్య వాహన సేవ

## ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అర్చకులు,అధికారులు

**రేగొండ,మార్చ్19(జనం సాక్షి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోకొ లువు దీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళ వారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మండ లం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు లక్ష్మీనరసిం హస్వామి కోరిన మొక్కులు తీర్చే కొంగుబంగారంగా నమ్ముతారు. పాడిపంటలు పుష్కలంగా పండి,పిల్లా, జెల్లా చల్లగా ఉండాలని చుట్టుపక్క గ్రామాల ప్రజలు నరసింహుడికి ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఇక్క డి ఆనవాయితీ. కొండలలో ,గుట్టల పై కాకుండా భూమిపై ప్రత్యక్షంగా కొలువు దీరిన లక్ష్మీనరసింహుడిగా స్వామి వారికి ఉన్న ప్రత్యేకత. బ్రహ్మోత్సవాలలో భాగంగా:19 న(మంగళవారం)ఉదయం స్వామి వారికి అభిషేకం సూర్య వాహన సేవతో పాటు, సాయంత్రం స్వస్తి వాచనము,శేష వాహనము పుట్ట బంగారం సేవ, అంకురా రోహణము నిర్వహించి స్వామివారి బ్రహ్మోత్సవాలను అర్చకులు అంగ



రంగ వైభవంగా ప్రారం భించారు. 20 న (బుధవారం) ద్వజారో హణము కార్యక్రమం తో పాటు అశ్వవా హన సేవ స్వామి వారి ఎదుర్కోలు స్వామి వారి కళ్యాణం (తలంబ్రాలు) నిర్వహిస్తారు. 23 న (శనివారం) రాత్రి గరుడోత్సవం సదస్యము. 25 న (సోమవారం) హెూలీ పండుగ బోనాలు జాతర సాయంత్రం పెద్ద రథోత్సవం తో పాటు ఆలయ ప్రదక్షిణలు కనువిందు చేస్తాయి. ముగుస్తాయి. ఆలయ చైర్మన్ న్ని శాఖల అధికారులను సమన్వయం చేసి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడం ,జాతర ఏర్పాట్లలో ఎలాంటి లోటుకు తావు లేకుండా శ్రమి స్తున్నాం. భక్తులు తమ మొక్కులనుకాగలరని కోరుకుంటున్నాం.

# ఎరువుల గోదాములపై అకస్మిక తనిఖీలు

## రికార్డులో నమోదు చేయాలి

## ఏడిఏ కే. దామోదర్ రెడ్డి



**భీమదేవరపల్లిబీమార్చి19(జనం సాక్షి)** ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ యాప్‌లో నమోదు చేసిన విధంగా, రికార్డులోకూడా నమోదు చేయాలని డివిజనల్‌వ్యవసాయ అధికారి ఏడిఏ కే దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు.భీమదేవరపల్లి మండలంలోని మంగళవారంకొత్తకొండ,గట్ల నర్సింగాపూర్,వంగర,మాణిక్యపూర్, ధర్మారం, గ్రామాల లోనిముల్కనూర్ కోపరేటివ్ రూరల్ బ్యాంక్‌గోదాములలో ఆయన తనిఖీలునిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఈపాస్ మిషన్ ద్వారాగోదాంలో ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం గోదాం లోనిఎరువుల నమోదు రికార్డులనుపరిశీలించారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి అబ్జల్‌పాషా, కొత్తకొండ గోదాం కీపర్‌స దానందం తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం అల్లుకుంది



**మంగపేట మార్చి 19(జనంసాక్షి)**విద్యుత్తు స్తంభాలకు చెట్ల తీగలు అల్లుకుంటున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. మండలంలోని చెరుపల్లి నుంచి సొల్లబోరు వెళ్లే మార్గంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో విద్యుత్తు స్తంభాల మీద నుంచి పలు రకాల చెట్ల తీగలు అల్లుకుంటున్నాయి.స్తంభాల చుట్టూ ముళ్ల పొదలు పెరిగినా.. పట్టించుకోవడం లేదు...షాట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉందని,ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్ల కొమ్మలు,తీగలను తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## నక్కవానిగూడెం గ్రామ మత్స్య శాఖ కమిటి ఎన్నిక



**బచ్చన్నపేట, మార్చి 19,( జనం సాక్షి)**బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెం గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి సీనియర్ ఇన్స్పెక్టర్ కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ సిహెచ్ స్వర్ణలత తెలిపారు. సంఘం అధ్యక్షునిగా పంబాల సిద్ధులు, ఏకగ్రీవంగా ఎన్నిక ఉపాధ్యక్షులుగా గొడుగు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పంబాల మల్లేశం, డైరెక్టర్లుగా పంబాల ప్రవీణ్, పంబాల శ్రీధర్, గొడుగు యాదగిరి, పంబాల నాగరాజు, గొడుగు మహేందర్, పంబాల ప్రశాంత్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్ధులు మల్లేశం లు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక కార్మికులకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా పనిచేస్తామని తెలిపారు. మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు . ఈ కార్య క్రమంలో పంబాల రాములు పంబాల నవీన్ గొడుగు రాములు గొడుగు నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎక్సైజ్ పరిధిలోని వాహనాల వేలం

కొత్తగూడ మార్చి 19 జనంసాక్షి:ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు లో ఉన్న వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలను మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని స్థానిక గూడూరు ఎక్సైజ్ సి ఐ బిక్షపతి ప్రకటన ద్వారా తెలిపారు.ఈ వాహనాలు నల్ల బెల్లం,నాటు సారాయి రవాణా కేసులలో ఉన్నాయి.1 లారీ,1 వ్యాన్,1 తవేర,1 టాటా మాక్సిమో,1 బొలెరో గూడ్స్ క్యారియర్ వీటితోపాటు ద్విచక్ర వాహనాలు ఉన్నాయని అన్నారు.వీటిలో లారీ,బొలెరో వాహనం కేసముద్రం పోలీస్ స్టేషన్ లోఉండడం జరిగింది.వాహనాలను పరిశీలించి బహిరంగ వేలంలో పాల్గొనగలరు.అలాగే లారీ,4 వీలర్ వాహనాలకు వేలం లో పాల్గొనే వారు1 లక్ష, అలాగే ద్విచక్ర వాహనాలకు వేలంలో పాల్గొనే వారు 20 వేలు ఈ ఎం డి చెల్లించి పాల్గొనాలని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి సంఘాల నూతన కమిటీ ఎంపిక



**భీమదేవరపల్లిబీమార్చి19(జనం సాక్షి )** భీమదే వరపల్లి మండలంలోని ముల్కనూర్ లో మంగళవారం ఎస్ ఆర్ కె స్కూల్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ఎంఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ హాజరై వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం షెడ్యూల్ వర్గీకరణ కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి మాదిగ బిడ్డల ప్రాణాలు కూడా కోల్పోయాం. ఒకవైపు షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అగ్రవర్ణాల పేదల చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ చేయడానికి అప్పుడున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నాడు ఆ సమయంలో వందలాది మంది చిన్న పిల్లలు గుండె ఆపరేషన్ కోసం ట్యాంక్ బండ్ పై నిరాహార దీక్ష చేయగా అప్పుడు ఉన్న సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిన్న పిల్లల గుండె ఆపరేషన్ కాకుండా ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అగ్రవర్ణ పేదలకు కూడా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని తెచ్చినటువంటి రాజశేఖర్ రెడ్డి ఈ ఆరోగ్య శ్రీ పథకం రావడానికి మందకృష్ణ వల్లనే వచ్చిందని అన్నారు. అసెంబ్లీ సమావేశంలో రాజశేఖర్ రెడ్డి ప్రసంగించడం జరిగినది అదే కాకుండా వృద్ధులు వితంతువులు వికలాంగులకు 200న్న పింఛను రెండు వేలకు పెంచాలని అన్ని పార్టీల రాష్ట్ర అధ్యక్షులను ఉప్పల్ మెట్రో గ్రౌండ్లో సమావేశం ఏర్పాటు లక్షలాది వృద్ధులు విద్యార్థులు వికలాంగుల తో కలిసి పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి అన్ని పార్టీల రాష్ట్ర అధ్యక్షులతో మా పార్టీ వస్తే తప్పకుండా మేము రెండు వేల పింఛన్ ఇస్తామని ఆ సభలో ప్రతి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు చెప్పడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రాలు విభజన జరిగిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ఆ సభలో ఒప్పుకున్నటువంటి విషయాన్ని అమలుపరచడం జరిగింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు చేయడం జరిగింది మిత్రులారా గుర్తుంచుకోండిఎమ్మార్పీఎస్ షెడ్యూల్ వర్గీకరణ కోసం పోరాటం చేస్తుంటే ఆరోగ్యశ్రీ కార్డు తేవడం జరిగింది వృద్ధులు వికలాంగులకు పెన్షన్ పెంచడం ఉద్యమం ద్వారానే వచ్చిందని పేర్కొన్నారు. అదే విధంగా ఎస్సి లో ఉన్న కొన్ని కులాలకు అంటే బుడగ జంగం కులానికి జిల్లా కేంద్రంలోనే కుల సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుంది నా బుడగజంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన మందకృష్ణ మాదిగ మండల కేంద్రంలోనే క్యాస్ట్ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా పోరాటం చేస్తే ఆ పోరాటం చేయడం వల్ల ఈరోజు మన బుడిగజంగా ప్రజలు మండంలో మండలంలోని సర్టిఫికెట్ తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. ఇక పోతే ప్రమోషన్లు రిజర్వేషన్ అమలు చేయడం లేదని మందకృష్ణ మాదిగ పోరాటం చేయడం వల్ల అది కూడా అమలు జరిగింది ఇకపోతే రేషన్ కార్డులో ఒక్కరికి నాలుగు కిలోల బియ్యం ఇస్తుంటే ఇస్తుంది ప్రభుత్వం ఈ నాలుగు కిలోల బియ్యం సరిపోవడం లేదని ఆకలి కేకల పోరి యాత్ర పెట్టి రాష్ట్రమంతా ఉద్యమాలు చేస్తే ఈరోజు ఆరు కిలోలకు పెంచడం జరిగింది అన్నారు. ఇక ఎన్నో ఉద్యమాలు చేసి ఫలితాన్ని పొందిన సందర్భం ఉంది2001లో అప్పుడు నా టిడిపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తే 2004 వరకు కొనసాగిన క్రమంలో 20వేల ఉద్యోగాలు మాదిగ మాదిగ ఉపకులాలకు వచ్చినాయి ఇది జీర్ణించుకోలేని మన మాల సోదరులు సుప్రీంకోర్టులో కేసు ఇవ్వడం వల్ల కొట్టివేయబడ్డది మళ్లీ నాటి నుండి నేటి వరకు ఎమ్మార్పీఎస్ షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే వచ్చింది గత 3 నెల క్రితం విశ్వరూప మహాసభ పెట్టి లక్షలాది మందిని తరలించి ఇప్పుడున్న మోడీ ప్రధానిని మన విశ్వరూప మహాసభకు పిలిపించి మనం పడ్డ బాధ గురించి మోడీకి తెలియజేయడం జరిగింది మోడీ అతి త్వరలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చినాడు అది కొంతవరకు సుప్రీంకోర్టులో వాదనలు జరిగినాయి అతి త్వరలో వర్గీకరణ అమలు కాబోతుంది ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నూతన కమిటీలు నిర్మించుకొని మరో యుద్ధానికి తయారు కావాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. అందులో భాగంగానే భీమదేరుపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కమిటీలు వెయ్యటం జరుగుతుంది. భీమదేవరపల్లి మండలం ఎం పి ఎస్ మండల అధ్యక్షులు పోర్నందుల సురేష్ ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు నక్క సునీల్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాదాస్ ప్రవీణ్, మాదుగుల ప్రభుదాస్, నాగిల్ల చందర్, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఎంపిడిఓలు, ఎంపివోలు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ బ్యూరో, మార్చి 19(జనంసాక్షి ):** ప్రతి బుధవారం గ్రామ పంచాయతీ సెక్రటరీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి ఎంపిడివోలు, ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈజీఎస్ లేబర్ వర్క్ పై రూ. 200 సగటు రేటు ను నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాను పరిశుభ్రతలో ముందంజలో నిలపాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి. గ్రామాల్లో శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు ఎంపీఓలు పర్యవేక్షించాలని, పూడికలు తీయించి, బావులు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అలాగే రోడ్లపై చెత్తను తొలగించాలని చెప్పారు. నిరంతరం తాగునీటి సరఫరా అందించాలి.ఎండాకాలం దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేపట్టాలని, ప్రతి వీటిపై ధృవీకరణ రిపోర్టును ఇవ్వాలని తెలిపారు. టాయిలెట్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలి. జిల్లాలో %×ఎనూ% కింద పెండింగ్ లో ఉన్న 1127 టాయిలెట్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు ఈ నిర్మాణ పనులను ఎస్బిఎం కోఆర్డినేటర్ లు పర్యవేక్షించి, వీటి నిర్మాణాలపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. నర్సరీల్లో మొక్కలకు నీరందించాలి. నర్సరీల్లోని మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని, ఫెన్సింగ్ పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాల్లో పిచ్చి మొక్కలను తీయించాలన్నారు. పచ్చదనానికి మొక్కలను నాటి, నీరు అందించి వాటిని పర్యవేక్షించాలని వివరించారు. ఈ నెల 26 లోపు ఎంపిడిఓలు రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు.వంద శాతం పన్నులు వసూలు చేయాలి. జిల్లాలో 96 శాతం ఇళ్లు, నల్లా పన్నులు వసూలైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 24 వరకు 100 శాతం వసూళ్లు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. షాపులు, హోటళ్ళు, రెస్టారెంట్ ల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు. ప్రతి తరగతి నుంచి ముగ్గురు అమ్మలు ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో ఉంటారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరకు రూ. 25,000 వరకు టెండర్లు లేకుండా సంఘాలతో అందిస్తామని, రూ. 25,000 నుంచి లక్ష వరకు ఎంపిడిఓలు ఆమోదించవచ్చని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిపివో రంగాచారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీడబ్ల్యూఓ జయంతి, డీఆర్డీవో మొగులప్ప, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు ప్రతినిధి,మార్చి19(జనం సాక్షి):**-జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి,పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు.భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 21 పరీక్షా కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన మొత్తం 3088 మంది విద్యార్థులకు గాను 3081 మంది విద్యార్థులు హాజరైనరని, 7మంది విద్యార్థులు గైరజారయరని కలెక్టర్ తెలిపారు.21మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 21మంది శాఖాధికారులు,2 ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సిట్టింగ్ స్క్వాడ్,200 మంది ఇన్విజిలేటర్లను నియమించమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, చీఫ్ సూపరింటెండెంట్ తిరుపతి, డిఓ రవీందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ములుగు ప్రతినిధి,మార్చి19(జనం సాక్షి):**-జెడ్పిఎస్ఎస్ జంగాల పల్లి 2006-07 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు 17సంవత్సరాల తరువాత యునేస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం వద్ద అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల జీవితంలో గడిపిన రోజులను మరోసారి గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం జీవితంలో అనుభవించే బాధలు, బాధ్యతలు, కష్టాలు, సుఖాలను ఆత్మీయంగా చెప్పుకుంటూ అందరం కలిసిమెలిసి ఉంటూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అండగా నిలిచి, మేము ఉన్నాము అనే మనో ధైర్యాన్ని ఇచ్చే విధంగా ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ సహాయం చేసుకోవాలని తెలియజేశారు.అలాగే ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు అందరం ఆనందంగా ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిర్ణయించుకొని రోజంతా రామప్ప ఆలయం వద్ద గడిపారు.ఈ కార్యక్రమంలో అచ్చునూరి కిషన్, మేకల వంశీ, బురం వెంకటేష్, సోమల్ల మహేష్, మేకల అశోక్, రేగుల బాషా, రేగుల సాయి కిరణ్, లోకుల ప్రమోద్, వైనాల శ్రీనివాస్,రేణికుంట్ల శ్రీమాన్,గుండె రాజేష్, మహేష్, రాయబారపు కృష్ణ, భావన్, తులసి రాం, సురేష్,రోజా,కవిత, మహాలక్ష్మి, లలితా,రాధిక, సుమలత,స్వాతి,సృజన తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండలో ఘనంగా పోషణ పక్వాడ్



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి19 , ( జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండ గ్రామంలో అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఏ పద్మ, కె ధనలక్ష్మి, సిహెచ్ అరుణ దేవి ఆధ్వర్యంలోని ర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ కూలీలు కు ఆటో యూనియ న్ సభ్యులకు, కార్మికులకు పోషకాలు పోషకాహరము గురుంచి, త్రాగు నీరు పరి శుభ్రత ల పైన అవగాహన కల్పించడం జరిగింది. చిరు ధాన్యా లు, ఆకుకూరలు పోషకపార్థాల గురించి వ్యవ సాయ కూలీలు కు ఆటో యూనియన్ సభ్యులకు, కార్మికులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఏ పద్మ,కె ధనలక్ష్మి, సిహెచ్ అరుణ,వ్యవసాయ కూలీలు, ఆటో కార్మికులు తదితరులుపాల్గొన్నారు. అదేవి ధంగా మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ కూలీలకు, ఉపాధి కూలీలకు ,పోషకాహారంపై,త్రాగునీరు, పరిశుభ్ర తల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.సీజన్లో దొరికే పండ్లు,ఆకుకూరలు, చిరుధాన్యాలు, మొలకత్తిన విత్తనాలు, సమతుల ఆహారం తినాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మునిగాల రాణి, ముని గాల ప్రభ, చింత స్వరూప, గాదే సునీత,రడపాక భవాని తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘూతం కలిగిస్తే కఠిన చర్యలు సీఐ మల్లేష్ యాదవ్



**చిట్యాల మార్చి 19 (జనంసాక్షి)** శాం ఓతి భద్రత లకు విఘూతం కలిగిస్తే కఠిన చర్య లు తప్పవని సిఐ మల్లేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ ,రౌడీ షీట్లను పిలిపించి కౌన్సిలింగ్ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో నిర్వహించబోతున్న పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేసి వ్యక్తిగత దూషణలకు పాల్పడద్దని గొడవలు పెట్టుకున్న, కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుష్టి వ్యాధి పై అవగాహన

### వైద్యాధికారి డాక్టర్ రుబీనా



**భీమదేవరపల్లిబీమార్చి 19(జనం సాక్షి)** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండల కేంద్రంలో వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రుబీనా ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి వెళ్లి ముష్టి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రుబీనా మాట్లాడుతూ, కుష్టు వ్యాధి లక్షణాలను తెలియజేస్తూ, చర్మంపై వర్ణ రహిత లేదా రాగి వర్ణపు, స్పర్శలేని మొద్దు బారిన మచ్చలు ఉంటే వెంటనే గ్రామ ఆరోగ్య కార్యకర్తలు సంప్రదించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాలలో కుష్టు వ్యాధికి ఉచితంగా మందులు లభిస్తాయి అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కుష్టు వ్యాధిపై ఎలాంటి అపోహలు ఉండరాదని తెలియజేశారు. ఈ వంశపార్యంపర్యం కాదని, శాపము, పాపము అంతకన్నా కాదని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కేవల్ఎన్ స్వామి, స్వరూప, శ్యామల, ఎల్. స్వరూప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అప్రమత్తతను అలవరచుకోవాలి

### సి ఐ సైదారావు




**ఖానాపూర్ మార్చి 19 (జనం సాక్షి)**ఆడపిల్లలు సమాజంలో అన్నింటా సమానంగా పరుగులు తీస్తున్నారని, అన్ని విషయాలలో అప్రమత్తతను అలవరచుకోవాలని సీఐ సైదారావు అన్నారు. మంగళవారం స్థానిక జ్యోతిబాపూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆయన మాట్లాడారు. భరోసా కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పోలీసు శాఖ ద్వారా స్త్రీలు, పిల్లలకు సంబంధించి చేస్తున్న సేవలను ఆయన వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచిత ఫోన్ కాల్ లను స్వీకరించకూడదని, ఫోన్ ల ద్వారా ఎలాంటి వివరాలను వివరించకూడదని ఈ సందర్భంగా ఆయన కూలంకుషంగా విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.లింబాద్రి, షీ టీం నిర్మల్ ఎస్సై సుమలత, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నూతన ఎక్సైజ్ సూపరిడెంట్ కు ఘన సన్మానం



**నిర్మల్ బ్యూరో, మార్చ్19, జనం సాక్షి,,** జిల్లా ఎక్సైజ్ సూపరిం టెండెంట్ గా నూతన బాధ్యతలు తీసుకున్న ఎం.ఏ రజాక్ ని ట్రాస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్క, శాలువాలతో సన్మాణించారు .ఈసందర్భంగా గీత కార్మికుల గౌడ కులస్తుల సమస్యల పై చర్చించి వాటి పరిస్కారం కోసం కృషి చేయాలని కోరగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రజాక్ గౌడ గీత కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ఈకార్యక్రమంలో అమరవేణినర్సాగౌడ్,కొండా బాలాగౌడ్,నాగుల గణేష్ గౌడ్,రాజేశ్వర్ గాడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు ముమ్మరం

**ఖానాపూర్ మార్చి 19 (జనంసాక్షి)**పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. మంగళవారం జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రం బాదనకుర్తి వద్ద తహసిల్దార్ శివరాజు వాహనాలను తనిఖీ చేశారు. ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సిబ్బందిని సైతం ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు వీడియోలు కూడా సేకరిస్తున్నారు. ప్రత్యేక కెమెరామెన్ ను సిద్ధంగా ఉంచారు. జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రం అయినందున జిల్లాకు వచ్చి వెళ్లే వాహనాలను తప్పకుండా తనిఖీ చేయాలని సిబ్బందికి తాహసిల్దార్ సూచించారు. ఆయన వెంట ఎన్నికల సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద నియమించిన సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 19 , ( జనం సాక్షి ) :** ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సం బంధిత అధికారులందరు సహకరించాలని రెవెన్యూ డివిజన్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకన్న అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకన్న ఘనపూర్ నియోజక వర్గంనందలి అన్ని మండలాల తాసిల్దారులు,సెక్టోరియల్ అధికారులతో రాబోవు పార్ల మెంట్ ఎన్నికల ఏర్పాట్లవిషయంలో సమావేశం ఏర్పా టు చేసినారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వెంక న్న మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు గురించి సెక్టరియాల్ అధికారులు స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని అదేశములు జారీ చేసినారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరినారు.ఇట్టి సమావేశంలో స్టేషన్ ఘన్పూర్ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, చిల్పూర్, జాఫర్గడ్ దరమసాగర్ తది తర తహసీల్దార్ లు, సెక్టరియల్ అధి కారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాసం



**మహదేవ్పూర్ మార్చి 19 (జనం సాక్షి)** సూరారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం రోజున సిడిపిఓ అయిత రాధిక ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రమ టీచర్లు పోషన్ పక్కోటి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ మార్చి నెల 9 నుండి 23 వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పుట్టిన శిశువుకు ముర్రుపాలు అమృతంతో సమానమని పుట్టిన గంటలోపు రూపాయలు పట్టించాలని ఆరు నెలల తర్వాత పాలతో పాటు పోషకాహారం అందించబడుతుంది అంతే కాకుండా పోషకాలు కలిగిన చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా గర్భిణీలు రక్తహీనత తగ్గి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని తెలిపారు. అలాగే 3 సంవత్సరాలనుండి 5సంత్సరాల పిల్లలకు విద్యను అందిస్తామని అన్నారు .అంగడి కేంద్రాల్లో అక్షరాభ్యాసం తో పాటు అన్న ప్రసన్న హ్యాండ్ శానిటేషన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గర్భిణీలు పిల్లలు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాలు ను సద్వినియోగం చేసుకోవాలి

### నర్సాపూర్ వెటర్నరీ డాక్టర్ సుధారాణి



**ములుగు ప్రతినిధి,మార్చి19(జనం సాక్షి):-**ఉచిత గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ వెటర్నరీ డాక్టర్ సుధారాణి డిసిసిబి డైరెక్టర్ నర్సాపూర్ పిఎసిఎస్ చైర్మన్ మాడుగుల రమేష్ అన్నారు.మంగళవారం మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు డాక్టర్ సుధారాణి, పిఎసిఎస్ చైర్మన్ రమేష్ తో కలిసి ప్రారంభించారు అనంతరం డాక్టర్ సుధారాణి పశువులకు టీకాలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు అందరూ ఉచితగాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పాపయ్యపల్లి గ్రామంలో గాలికుంటు టీ కాలునుసుమారుగా 50ఎద్దులకు ఆవులకు మేకలకు బర్రెలకు వేశామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాములు గోపాలమిత్ర శ్రీనివాస్ గ్రామ రైతులు గాజుల శ్రీను,మల్యాల కొమురయ్య, మాడుగుల భాస్కర్, సాంబయ్య, మైస నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

### గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదానం

### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి, మార్చి 19, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మురుకూరి బాలాజీ - ధనలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా దాతలు ఇంగు ధనలక్ష్మి, ఓదెల ధనలక్ష్మి, చింతం వరలక్ష్మి సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్ర మాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం - అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు దుర్గం మారుతీ, ఈగురపు భాస్కర్, సేవ




కులు వేల్పుల రాజేందర్, ఎస్కే షాహిన్, తిరుపతి, ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అవగాహన సరస్సు



**పెద్దవంగర మార్చి19(జనం సాక్షి )**పోషకాహారం పైన గర్భిణీలకు స్త్రీలకు అవగాహన. సోమవారం మండలంలో వడ్డే కొత్తపల్లి గ్రామం లో సి డి పి ఓ హైమావతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన గర్భిణీలు రోగ నిరోధక శక్తి కాపాడుకుంటారని అన్నారు అంతే కాకుండా తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమని అన్నారు బాలింతలు పిల్లలకు పాలు సరిగా ఇవ్వడం లేకపోవడం వలన పిల్లలకు వచ్చే రోగాల గురించి అవగాహన చేశారు గర్భిణీలు తీసుకునే ఆహారం పాలు గుడ్లు మల్టి విటమిన్ ఫుడ్ పై అవగాహన కల్పించారు బాలింతలు గాని గర్భిణీలు గాని తగు జాగ్రత్తలతోటి అంగన్వాడి సెంటర్ల నుండి వచ్చినటువంటి గుడ్లు గాని పాలు గాని వేస్ట్ చేయకుండా వాటిని సక్రమంగా వాడుకోవాలని తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళి పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్ ,ఏఎన్ఎం ,గ్రామంలోని ప్రజలు, ప్రీస్కూల్ పిల్లలు గర్భవతులు బాలింతలు అంగన్వాడీ టీచర్లు సుకన్య అరుణ ,మంజుల ,రేణుక , సునీత, అండాలు, సరళ, నీలవేణి ఝాన్సీ , స్వరూప ఆశా కార్యకర్తలు ఐకెపి సభ్యులు అంగన్వాడి అయలు తదితరులు పాల్గొన్నారు

## మాదారం ఎస్సైగా గొల్లపల్లి అనూష



**బెల్లంపల్లి, మార్చి 19, (జనంసాక్షి) :**బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం మాధారం పోలీస్ స్టేషన్ లో మంగళవారం నూతన ఎస్సైగా గొల్లపల్లి అనూష బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సైని సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై అనూష మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ, సమస్యలు పరిష్కరిస్తూ, శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి మండల ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

### రోడ్డుకు అడ్డంగా ఉన్న దుకాణాలను తొలగించిన అధికారులు



**బెల్లంపల్లి, మార్చి 19, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం రోడ్డుకు అడ్డంగా ఉన్న దుకాణాలను, చిరు వ్యాపారుల దుకాణాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. బెల్లంపల్లి బజార్ ఏరియాలో ప్రతి నిత్యం రద్దీగా ఉన్న సందర్భంలో రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో ప్రజలు చేసిన పిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి నేతృత్వంలో తొలగించారు. కాగా దుకాణాలు రోడ్డు పైకి రావడంతో పార్కింగ్ లేక వినియోగదారులు వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేసి జరిమానా కట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. సమస్యను కమిషనర్ ద్రుష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన దుకాణాలను తొలగింపజేశారు. దుకాణాల తొలగింపుతో స్వల్ప వాగ్వివాదం జరిగింది.

## మరోసారి మానవత్వం చాటుకున్న కృష్ణంరాజు



**ఖానాపూర్ రూరల్ 19 మార్చి (జనం సాక్షి):** ఖానాపూర్ పట్టణం లో ని అశోక్ నగర్ కు చెందిన వడ్ల భూమేష్ గత కొంత కాలంగా బ్రెన్ కి సంబంధించిన సమస్యతో హైదరాబాద్ లో ని నిమ్స్ ఆసుపత్రిలో చేరగా భూమేష్ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఖానాపూర్ వాస్తవులు గత ప్రభుత్వం లో మంత్రి వ్యక్తి గత సహాయ కులుగా పనిచేసిన కృష్ణంరాజు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందిన సమయంలో భూమేష్ కు సంబంధించిన చికిత్స బిల్లులో 80 వేలు నిమ్స్ డైరెక్టర్ తో మాట్లాడి 80 వేలు తగ్గింపు చేయించడం జరిగింది.అలాగే హాస్పిటల్ డిశ్చార్జ్ సమయంలో హైదరా బాద్ నుండి ఖానాపూర్ కు రావడానికి అంబులెన్స్ సహాయం చేయడం జరిగింది. ఈరోజు మంగళవారం వడ్యాల భూమేష్ కుటుంబానికి మూడు నెలలు సరి పడ నిత్యావసర కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.